'యువగళం'విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : టీడీపీ నగర ఉపాధ్యక్షులుగా నూతనంగా నియమితులైన సయ్యద్ ఫిరోజ్‌ని శుక్రవారం వారి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి అవకాశం ఇచ్చిన పార్టీకి ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. సహకరించిన గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్‌కు, నగర టీడీపీ అధ్యక్షులు డేగల ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్ర దశ దిశ మార్చబోతున్న యువగళం పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఫిరోజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు మొహమ్మద్ సీఫ్, మొహమ్మద్ షఫీ, అబ్దుల్ గఫూర్, షేక్ ఆరిఫ్, కొమ్మినేని హరిబాబు, చింత బాలాజీ, శివ, నాగేశ్వరరావు, మలేంపటి కనకరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు 'నాగలికి నా నమస్కారం' ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు : జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 29న ఉదయం 10 గంటలకు బ్రాడిపేటలో గల కొరటాల మీటింగ్ హాలులో ప్రముఖ రచయిత సోమేపల్లి వెంకట సుబ్బయ్య రచించిన 'నాగలికి నా నమస్కారం' నానీల సంపుటి ఆవిష్కరణ జరుగుతుందని జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ఎం సుభాని ఒక ప్రకటనలో తెలియజేశారు. సారస్వతకళానిధి డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారని, ప్రముఖ రచయిత్రి చిల్లర భవానిదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేస్తారన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి ఆచార్య ఎన్.వి.కృష్ణారావు, రమ్య భారతి సాహిత్య పత్రిక సంపాదకులు చలపాక ప్రకాష్ పుస్తక సమీక్ష చేస్తారని చెప్పారు. నగరంలోని కవులు, రచయితలు, సాహితీ మిత్రులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

దేవాలయ అభివృద్ధికి శంకుస్థాపన

విశాలాంధ్ర-ఫిరంగిపురం: అమీనాబాదు గ్రామంలో వేంచేసి యున్న శ్రీమూలాంకురేశ్వరి అమ్మవారి దేవాలయ అభివృద్ధికి తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి కలిసి శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ముందుగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి పేరు ప్రసిద్ధి చెందిన అమ్మవారి దేవాలయానికి రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ ద్వారా మంజూరు చేసిన రు.40లక్షల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులకు స్వీకారం చుట్టామన్నారు. గ్రామస్తులు సేకరించిన రూ. 7లక్షలు కూడ అభివృద్ధి పనులకు కేటాయించినట్లు చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వం దేవాలయాలను కూల్చి వేసుకుంటూ వచ్చారని వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

నేషనల్ ఫెలోషిప్‌కు పరిశోధకుల ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లోని సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగానికి చెందిన ఇద్దరు పరిశోధకులు కువ్వారపు ఆవులయ్య, కడారి స్వరూప్ పాల్ కుమార్‌లు యూనివర్సిటీ గ్రాంట్ కమీషన్(యూజీసీ) నేషనల్ ఫెలోషిప్ ఫర్ షెడ్యూల్డ్ కాస్ట్సుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ వారిని అభినందించారు. వీరు సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగాధిపతి ప్రొఫెసర్ వంకాయలపాటి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కె.అవులయ్య అనే పరిశోధకుడు ఇంపాక్ట్ ఆఫ్ క్లైమేట్ ఛేంజ్ ఆన్ ఉమెన్-ఎ కేస్ స్టడీ ఆఫ్ ప్రకాశం డిస్ట్రిక్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై, కె.స్వరూప్ పాల్ కుమార్ అనే పరిశోధకుడు పబ్లిక్ పర్‌సెప్షన్ టూ వర్డ్ విలేజ్ సెక్రటేరియట్ సిస్టమ్(గ్రామ సచివాలయం) ఇన్ ఆంధ్రప్రదేశ్ : ఇష్యూస్ అండ్ కన్‌స్ట్రైట్స్ అనే అంశంపై పరిశోధనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వంకాయలపాటి వెంకటే శ్వర్లు, ప్రొఫెసర్ సరస్వతిరాజు అయ్యర్, ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తి రావు, ప్రొఫెసర్ కె.ధనలక్ష్మీ, తోటి పరిశోధకులు, విద్యార్థులు నేషనల్ ఫెలోషిప్ పొందిన ఇద్దరు పరిశోధకులను అభినందించారు.

నరెడ్కో చొరవతో జీఓ నెంబర్ 145 రద్దు

విశాలాంధ్ర-గుంటూరు : నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(నరెడ్కో) చొరవతో జీఓ నెంబర్ 145 రద్దు అయిందని నరెడ్కో అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల సురేష్‌బాబు, యోగయ్య అన్నారు. గుంటూరులోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లేఅవుట్లు అభివృద్ధి చేసేటటువంటి ప్రైవేట్ డెవలపర్స్ విధిగా అదనపు ఐదు శాతం భూమిని ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వాలని గతంలో వచ్చినటువంటి జీఓ 145ని ప్రభుత్వం కొత్త జీఓ 13 ద్వారా రద్దు చేయడం హర్షణీయమని అన్నారు. ప్రభుత్వానికి ఐదు శాతం భూమిని ఉచితంగా ఇవ్వాలనే నిబంధన కారణంగా ప్రతి సంవత్సరం సుమారు 100 లేఅవుట్‌లకు అనుమతి మంజూరు జారీ చేసే విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ 2022 సంవత్సరంలో కేవలం 9 లేఅవుట్‌ల అనుమతులకు పరిమితమైందని చెప్పారు. ఈ విషయాన్ని, ప్రైవేట్ డెవలపర్లకి జరుగుతున్న ఇబ్బందులను, సబ్ రిజిస్టర్ కార్యాలయాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పడిపోతున్న ఆదాయాన్ని తదితర అన్ని విషయాలను నరెడ్కో ఆధ్వర్యంలో ఒక సమగ్రమైన నివేధిక తయారు చేయడం జరిగిందన్నారు. నరెడ్కో రాష్ట్ర కార్యవర్గం సారధ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌కు, పురపాలక ప్రిన్సిపల్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మికి, డీటీసీపీ ముఖ్యులు విద్యుల్లతకు వినతిపత్రాలు అందజేయడం జరిగిందని గుర్తుచేశారు. తమ విన్నపాన్ని మన్నించి జీఓను రద్దు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ తిరుపతయ్య, సీహెచ్ గోపాలు, మల్లికార్జునరావు, సదానంద్‌గౌడ్, రావూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఇన్నోవా క్రిస్టా కోసం బుకింగ్స్ ప్రారంభించిన టయోటా కిర్లోస్కర్ మోటర్

గుంటూరు: టయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకెఎం) తమ నూతన ఇన్నోవా క్రిస్టా కోసం బుకింగ్స్‌ను ప్రారంభించింది. 2005లో ఇన్నోవాను పరిచయం చేసిన నాటి నుంచి ఈ వాహనం భారతీయ మార్కెట్‌లో ఇంటి పేరుగా మారిపోయింది. దీనియొక్క సౌకర్యం, భద్రత, విశ్వసనీయత, విలాసం, శక్తిపరంగా ప్రశంసనలను పొందింది. ఈ నూతన ఇన్నోవా క్రిస్టా ఇప్పుడు వృద్ధి చేసిన ఫ్రంట్ ఫాసియాతో వస్తుంది. నూతన ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఇటీవల విడుదల చేయగా, అసాధారణ స్పందన అందుకున్న ఇన్నోవా హై క్రాస్ (గ్యాసోలిన్, స్ట్రాంగ్ హై బ్రిడ్ ఎలక్ట్రిక్ పవర్‌ట్రైన్స్‌లో లభ్యం)ను ఇది అనుసరిస్తుంది. నూతన ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్, సరికొత్త ఇన్నోవా హై క్రాస్‌ను ఆవిష్కరణను అనుసరించడమన్నది వినియోగదారుల పట్ల టయోటా యొక్క మల్టీ టెక్నాలజీ విధానానికి నిదర్శనంగా నిలుస్తూనే డీజిల్ పవర్‌ట్రైన్ కోరుకునే వారి అవసరాలను తీర్చగలదని టయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు.

రోడ్డు విస్తరణకు చర్యలు : మేయర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలను దృష్ట్యా నగరంలో రోడ్డు విస్తరణలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక హిందూ కాలేజీ జంక్షన్ వద్ద గల కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ రోడ్డు విస్తరణ పనులను నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఆ రోడ్డు నందు స్థలాలు, నిర్మాణాలు కోల్పోతున్న భవన యజమానులను వ్యక్తిగతంగా కలిసి, రోడ్డు విస్తరణ ఆవశ్యకతను యజమానులకు వివరించి, విస్తరణకు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న రోడ్డును 120 అడుగులుగా విస్తరించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. యజమానులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, సిటీ ప్లానర్ మూర్తి, డి.సి.పి కోటయ్య, ఎ.సి.పి అశోక్ కుమార్, టి.పి.ఎస్ హృదయ రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు ఎన్ని సీట్లు కేటాయిస్తారో చెప్పాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ కూడ ఇప్పటి వరకు బీసీలకు రాబోయే ఎలక్షన్‌లో ఎన్ని అసెంబ్లీ సీట్లు కేటాయిస్తారో చెప్పకపోవటం దుర్మార్గపు చర్య అని, బీసీలే పార్టీకి వెన్నుముక అని, బీసీలు లేకుంటే పార్టీలే లేవని చెప్పుకుంటున్న రాజకీయ పార్టీలు ఇప్పటికైనా ప్రతి పార్లమెంట్ సిగ్మెంట్‌లో 3సీట్లు బీసీలకు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక చుట్టుగుంటలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు రావలసిన 50శాతం సీట్లు వచ్చే విధంగా పార్టీలలో వుండే బీసీ ప్రజా ప్రతినిధులు పోరాడాలని హెచ్చరించారు. ఫిబ్రవరి 10న మంగళగిరిలో బీపీ మండల్ ఉద్యమం 2 కార్యక్రమం భారీ బహిరంగ సభ, ర్యాలీ జరుగుతుందని ఫిబ్రవరి 12న గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్‌లో బీపీ మండల్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంల్లో బీసీ ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, బీసీ యువ నాయకులు నక్కల నాగరాజు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని 207 వార్డ్ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ స్పెషల్ సెంటర్‌ను అదనపు కమిషనర్ పి.రోజ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన ఆధార్, ఈ.కె.వై.సి., ఆధార్ అప్‌డేషన్, ఫోన్ నంబర్ లింక్, చిరునామా మార్పు వంటి సేవలను నిర్దేశిత రుసుంతో అందిస్తారని అన్నారు. నగరంలోని కొత్తపేట కుగ్లర్ హాస్పిటల్ రోడ్లో 32, లాంచెస్టర్ రోడ్ లోని 46, లాల్ పురం రోడ్ లోని 74, ఎన్.జి.ఓ.కాలనీ 95, కోబాల్ట్ పేట 123, అరండల్ పేట 143, పెద్ద పలకలూరు 172, బుడంపాడు 196, రెడ్డిపాలెం 204 వార్డ్ సచివాలయాల్లో ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నాయని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, మేనేజర్ శివన్నారాయణ పాల్గొన్నారు.

యువగళంకు మద్దతుగా ప్రదర్శన

విశాలాంధ్ర-పొన్నూరు : నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రారంభం సందర్భంగా పొన్నూరు పట్టణం తెలుగుదేశం పార్టీ శ్రేణులు అంబేద్కర్ సెంటర్లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి పాదయాత్రకు మద్దతు తెలిపారు. యువగళం పాదయాత్ర అన్ని ప్రాంతాల్లోని ప్రజలు పాల్గొని 400 రోజులు 4000 కిలోమీటర్ల పాద యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీకి మద్దతుగా నినాదాలు చేశారు. పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు వాడకం, పంటలపై అవగాహన

విశాలాంధ్ర-పొన్నూరు : వెల్లలూరు గ్రామంలోని ఆర్బీకే కేంద్రంలో పొన్నూరు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'చిరుధాన్యాలు వాడకం-మంచి ఆరోగ్యం'పై రైతులకు అవగాహన జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం గుంటూరు శాస్త్రవేత్తలు గంగాభవాని, దీప పాల్గొని చిరుధాన్యాలైన రాగి, జొన్న, సజ్జ, కొర్రలు, అండ కొర్రలు, వర్రలు, ఊరలు, సాములు మొదలైన పంటలు సాగుకు రైతులు సుముఖత చూపాలని సూచించారు. చిరుధాన్యాలు రోజువారి ఆహారంలో తీసుకోవడం వలన శరీరంలో బీపీ, మధుమేహం రోగాలు అదుపులో ఉంటాయని వారు సూచించారు. ఏడీఏ సీహెచ్ తిరుమల దేవి చిరుధాన్యాల వాడకంపై రైతులు అడిగిన ప్రశ్నలను వివరించారు. ఈ ఏడాదిని కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో లంకపోతు పిచ్చి రెడ్డి, ఏవో దేగల వెంకట్రామయ్య పాల్గొన్నారు.

లోకేష్ సహకారంతో తోపుడు బండి అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు ఆధ్వర్యంలో శుక్రవారం 15వ వార్డుకు చెందిన తాడిబోయిన వెంకటేశ్వరరావు తోపుడు బండి కావాలని అర్జీ పెట్టుకోక లోకేష్ పంపిన తోపుడు బండిని అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ మాట్లాడుతూ నారా లోకేష్ బాబు నాయకత్వంలో అందరూ సమిష్టిగా పనిచేయాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి పట్టణ ఉపాధ్యక్షులు సిహెచ్ శివుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి ధారా దాసు, పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి ఢిల్లీ రామారావు, మంగళగిరి నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షులు బి.శ్రీనివాస్ రెడ్డి, మంగళగిరి నియోజకవర్గ మైనార్టీ కార్యదర్శి ఎస్కే మస్తాన్ వలి, పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, నియోజకవర్గ అంగనవాడి కార్యదర్శి గద్దం శివమ్మ, తాడిబొయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర జమునకు సంతాపం

విశాలాంధ్ర-తెనాలి : ప్రజానాట్య మండలి కళాకారిణి వెండితెర సత్యభామ తెనాలి ప్రాంతీయురాలు జమున మృతి పట్ల తెనాలిలో పలు సంస్థలు, కళాకారులు సంతాపాన్ని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి ఇస్కఫ్ అభ్యుదయ కళాసమితి, వెంకటేశ్వర నాట్య మండలి, కళలకాణాచి, స్వరలయ సంస్థలు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ, ఆరాధ్యుల వెంకటేశ్వరరావు, కోటేశ్వర రావు, ఆదినారాయణ, చెరుకుమల్లి సింగారావు, లక్కరాజు తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియ జేశారు. ఏ పాత్రలోనైనా నటించి ఆ పాత్రకు పెట్టింది పేరుగా నటిం చిన జమున ఆధునిక సత్యభామగా కళ్లముందు కదలాడుతుందని రాజకీయంగా ఎంపీగా ప్రజాసేవ చేసిందని, ఆమె మృతి సినీరంగానికి ప్రజలకు తీరని లోటని వారి సంతాపాల్లో తెలిపారు.

అమ్మవారి ఆలయంలో ముస్తాఫా పూజలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గంలోని ఆర్.అగ్రహారం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా పూజలు చేశారు. ఇటీవల నియ మితులైన ఈఓ దుర్గారావు ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ (చిన్ని), ఆర్యవైశ్య ప్రముఖులు ఆళ్లగడ్డ రామారావు, టీఎల్వీ వీరాంజనేయులు, ఆతుకూరి నగేష్ పాల్గొని ఆలయంలో పూజలు చేశారు. ఆలయాన్ని అభివృద్ధి చేయటంలో అధికారి దుర్గారావు, పాలకమండలి సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు సంయుక్తంగా కృషి చేయాలని ముస్తఫా తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆకాంక్షించారు.

జగనన్న చేదోడు.. దరఖాస్తు సమయం పొడిగించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జగనన్న చేదోడు పథకానికి దరఖాస్తు చేసుకునే ప్రక్రియను ప్రభుత్వం కేవలం మూడు రోజులు సమయం ఇవ్వటం అందులో ఒక రోజు పబ్లిక్ హాలిడే కావడం దరఖాస్తుదారులకు చాలా ఇబ్బందికరంగా ఉందని, ఈ నేపథ్యంలో దరఖాస్తు సమయం పొడిగించాలని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాత, కొత్త లబ్ధిదారులు నుంచి వేలు ముద్రల సేకరణ ఇదే సమయంలో పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు చెప్పారు. లబ్ధిదారులు కుల, ఆదాయపు ధ్రువీకరణ పత్రాలు, లేబర్ సర్టిఫికెట్ సమర్పించాలని సచివాలయం వద్దకు వెళితే 15రోజులు నుంచి నెల రోజులు సమయం అవుతున్నట్లు చెప్పటంతో బడుగు బలహీన వర్గాల చేతి వృత్తిదారులు ఆందోళనకు గురవుతున్నారని, దీంతో ప్రభుత్వం వెంటనే స్పందించి దరఖాస్తుకు మరి కొంత సమయం ఇవ్వాలని కోరారు.

ఉత్తమ అవార్డు గ్రహీత మండవ శ్రీనివాసరావుకు సన్మానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న డాక్టర్ మండవ శ్రీనివాసరావును ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శాలువ, పుష్పగుచ్ఛంతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో (జీజీహెచ్)లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో బ్రాంచి అధ్యక్షులు కె.వెంకటేశ్వర రావు, బ్రాంచి ప్రధాన కార్యదర్శి వడ్డె బాలయ్య, సహాయ కార్యదర్శి నాగరాజు, బ్రాంచి నాయకులు సీహెచ్. కృష్ణ, సీహెచ్.శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, ఐ.వెంకటేశ్వరరావు, బీజే బాలాజీ, ఎండీ హిదయతుల్లా, పి.వాసు తదితరులు ఉన్నారు.

యువగళంతో వైసీపీ పతనం ఖాయం: రవీంద్ర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో కుప్పం నుండి ప్రారంభిం చిన పాదయాత్రలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించబోతుందని, 400 రోజులు పాటు సాగె ఈ పాదయాత్రతో మోసపోయిన యువతలో ఆత్మస్థైర్యం నింపుతుందని, దగా పడ్డ ప్రతి ఆంధ్రుడికి లోకేష్ అండగా నిలబడతారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు, షరతులు విధించిన లోకేష్‌కు జనం బ్రహ్మరథం పడతారని అన్నారు. లోకేష్‌కి వస్తున్న ప్రజాదరణ చూసి ముఖ్యమంత్రికి వెన్నులో వణుకు పుడుతుందని, అందుకే అడ్డుకోవటానికి చేయని ప్రయత్నం లేదని అన్నారు.

విద్యార్థులతో ప్రధాని చర్చా గోష్టి...

విశాలాంధ్ర-మేడికొండూరు: మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధత కావాలి అనే అంశంపై ప్రధానమంత్రి పరీక్షలపై చర్చా గోష్టి కార్యక్రమాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్జెడి వివిఎస్ సుబ్బారావు, గుంటూరు జిల్లా డిప్యూటీ డిఇఓ ఎస్.సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి ద్యార్థులకు పరీక్షలలో సన్నద్ధతపై దిశా నిర్దేశం చేశారు. పాఠశాలలో జరిగిన నాడు నేడు పనులను పర్యవేక్షించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జయరామిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కే జయప్రద, ఉపాధ్యాయులు ఎల్ రాజేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

విశాలాంధ్ర-తాడేపల్లి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుక్రవారం తాడేపల్లి కనక దుర్గ వారిది కృష్ణా నదిలోని శివాలయం ఆలయంలో 2వ వార్డు టీడీపీ నాయకులు, మహిళల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా విజయవంతం కావాలని ఆ శివుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీడీకి నాయకులు రఘునాథ్ చౌదరి, తాడేపల్లి పట్టణ మహిళా అధ్యక్షురాలు అన్నెం కుసుమ, పి.మాలిక, మురళి, బుర్రముక్కు శివ రాజేష్ రెడ్డి, కోగంటి ప్రసాద్, దేవినేని శివరామకృష్ణ, పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ ప్రాతూరు టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ప్రాతూరు టీడీపీ పార్టీ కార్యాలయంలో ప్రార్థనలు నిర్వహించారు. అలాగే శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాటిబండ్ల సాంబశివరావు, ఆలపాటి సాంబశివరావు, ఆలపాటి నాగేశ్వరావు, కొండే పాటి కోటేశ్వరరావు, పాటిబండ్ల నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి సరిగమప ఛాంపియన్‌షిప్

విశాలాంధ్ర-గుంటూరు : 2022లో సరిగమప-ది సింగింగ్ సూపర్ స్టార్ సూపర్ సక్సెస్‌తో మరింత ఉత్సాహంగా సరికొత్త సీజన్ సరిగమప ఛాంపియన్‌షిప్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది జీ తెలుగు. కొత్త కంటెస్టెంట్స్ మధ్య కాకుండా ఇదివరకు సీజన్లలో గెలిచిన ఛాంపియన్స్ మధ్య ఈ ఛాంపియన్‌షిప్ టైటిల్ కోసం పోటీ జరగబోతోంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిభావంతులైన గాయకులకు ప్రత్యేక వేదికను అందించాలనే లక్ష్యంతో ప్రారంభిస్తున్న సరిగమప ఛాంపియన్‌షిప్‌లో గత సీజన్‌లలోని విజేతలు, బెస్ట్ ఫెర్ఫామర్స్ ఆరుగురు చొప్పున నాలుగు జట్లుగా తలపడనున్నారు. ఈ నెల 29 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారంకానుంది.

విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ వెంట వందేభారత్ రైలు ప్రారంభించండి: ఎంపీ

విశాలాంధ్ర-గుంటూరు : తయారీ, సేవా రంగానికి ప్రధాన ప్రోత్సాహాన్ని అందించడానికి, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలను నెరవేర్చడానికి.. ఈస్ట్ కోస్ట్ ఎకనామిక్ కారిడార్‌లో కీలకభాగమై, జాతీయ ప్రాముఖ్యత కలిగి ఉన్న విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ వెంట వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైల్‌ను ప్రవేశపెట్టాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. 800 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి.. వందేభారత్ రైలును ప్రవేశ పెట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వ్యాపారస్తులకు ప్రయాణాన్ని వేగవంతం చేస్తోందని, రెండు ప్రాంతాల మధ్య అపారమైన వ్యాపార అవకాశాలను సృష్టించడంతో పాటుగా సరఫరా గొలుసును ప్రోత్సహించి, అంతర్ రాష్ట్ర వ్యాపారాన్ని విస్తరించుటకు, ఉపాధి అవకాశాలు కల్పించుటకు సహాయపడుతుందన్నారు. ఈ కారిడార్ అభివృద్ధి కోసం ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ తన మద్దతును ఇవ్వడం అనేది ఈ కారిడార్ ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. అలాగే సికింద్రాబాద్-తిరుపతి మధ్య పిడుగురాళ్ల-గుంటూరు మీదుగా వందేభారత్ రైలును ప్రవేశపెట్టాలని అభ్యర్థించారు. తెలంగాణాలోని సికింద్రాబాద్ ప్రాంతం నుంచి ఏటా లక్షలాది మంది తిరుపతిలోని ఆలయాలను సందర్శించుటకు వస్తుంటారని, గుంటూరు రైల్వే డివిజన్‌లో ఆదర్శ స్టేషన్‌గా ఎంపిక కాబడిన పిడు గురాళ్ల రైల్వేస్టేషన్ మీదుగా... గుంటూరు మీదుగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టడం అత్యవసరమని తెలుగు రాష్ట్రాల ప్రజల నుంచి వస్తున్న డిమాండ్ అని ఎంపీ విన్నవించారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

స్కిల్ హబ్స్ నిరంతరం పర్యవేక్షించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా నైపుణ్యాభివృద్ధి సంస్థల్లో నాణ్యమైన శిక్షణ అందించేలా స్కిల్ హబ్స్‌ను నిరంతరం పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కే.ఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్కిల్ డెవలప్మెంట్, స్పందన అర్జీల పరిష్కారం, ఎస్డీజీ గోల్స్‌పై జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డా. జయ రామకృష్ణ, సీపీవో శేషశ్రీ, ఉపాధి కల్పన శాఖ అధికారి రఘు పాల్గొన్నారు.

'వైసీపీ ప్రభుత్వం అన్ని కులాలను వంచించింది'

విశాలాంధ్ర-తెనాలి : కార్పొరేషన్ల పేరిట కులాలను విడదీసి వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాలను వంచించిందని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ చెప్పారు. కల్లు గీత కార్పొరేషన్ల రద్దు చేసి కల్లుగీత కార్మకుల సంక్షేమానికి తూట్లు పొడిచిందన్నారు. కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కా రానికి చిత్తశుద్దిగా జనసేన పార్టీ కృషి చేస్తుందన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కల్లుగీత వృత్తిదారుల సంక్షేమ సంఘం నాయకులు తెనాలిలో మనోహర్‌ని కలిసి వైసీపీ ప్రభుత్వంలో తమ వృత్తిదారులు పడుతున్న ఇబ్బందులు ఆయనకు వివరించారు. కల్లుగీత వృత్తిదారుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన గీత కార్పొరేషన్ల రద్దు, రూ.500 కోట్ల నిధులు కేటాయింపు లేకపోవడం, ప్రాంతాల వారీగా మూడు నీరా ప్రాజెక్టులు ఏర్పాటు చేయకపోవడం చెట్లు పెంచుకునేందుకు మండలాల వారీగా స్థలాలు కేటాయింపుతో చెట్లు పెంచుకునేందుకు చెట్ల మీద నుండి పడిపోయిన వారికి పరిహారం చెల్లించకపోవడం లాంటి సమస్యలను మనోహర్ దృష్టికి తీసుకువెళ్ళారు. గీత కార్మికు సమస్యలపై చర్చించేందుకు త్వరలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకువెళతానని మనోహర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కల్లుగీత వృత్తిదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిల్లపల్లి నరసింహారావు, కంచర్ల వెంకటేశ్వర రావు, పరిశె శ్రీనివాసరావు, మందా రామకృష్ణ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా వారోత్సవాలు

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు తెనాలి ఆర్.టి.సి.డిపోలో శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలో వివిధ ప్రాంతాలలో అధికారులు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. తెనాలి ట్రాఫిక్ ఎస్.ఐ. జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహనదారులు ప్రజల క్షేమాన్ని కోరుతూ రోడ్డుపై నిబంధనలు పాటించాలన్నారు. చిన్నపిల్లలు, స్కూటర్లు, మోటారు సైకిళ్ళు నడపటం ప్రమాదకరమని పెద్దలు గ్రహించి బాలలకు తమ వాహనాలు ఇవ్వడం క్షేమకరం కాదన్నారు. ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవని అందుకు ప్రతిఒక్కరూ సహాయసహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో రోడ్డు భద్రతా సిబ్బంది, అధికారులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

జమున మరణం తెలుగు నాటక, సినీ ప్రపంచానికి తీరనిలోటు

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారిణి, ప్రముఖ సినీనటి, ఫిలింఫేర్ అవార్డు గ్రహీత జమున మరణం తెలుగు నాటక, సినీ ప్రపంచానికి తీరనిలోటని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశానికి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించగా ఆరేటి రామారావు మాట్లాడుతూ జమున తన చిన్నతనం నుంచే ప్రజానాట్యమండలి శిక్షణా శిబిరాలలో పాల్గొని పాటలతో పాటు నాటికలలో కూడా నటించారన్నారు. 'మా భూమి' నాటకంలో నటించి మంచి నటన కనబరచిన అనంతరం డాక్టర్ గరికపాటి రాజారావు పుట్టిల్లు సినిమాలో హీరోయిన్‌గా తెలుగు చలన చిత్ర సీమకు పరిచయం చేశారని తెలిపారు. అటుపిమ్మట ఆమె అనేక చిత్రాలలో హీరోయిన్‌గా నటించి పేరు ప్రఖ్యాతలు గడించారన్నారు. జమున కర్ణాటక హంపిలో 1936 ఆగస్టు 30న జన్మించినప్పటికి ఆమె బాల్యం మొత్తం గుంటూరు జిల్లా దుగ్గిరాలలో గడిచిందన్నారు. ఆమె నట జీవితానికి ప్రజానాట్యమండలి పునాది అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర సీనియర్ ప్రజానాట్యమండలి కళాకారులు వెలువోలు సాంబశివరావు, నూతలపాటి చిన్న తదితరులు పాల్గొని జమున మృతికి సంతాపం తెలియజేశారు.

CHANGE OF NAME

I, CHERUKURI INYASAMMA (Old Name) W/o. CHERUKURI THOMAS, R/o. D.No.4-8-261, Sakethapuram, Koritepadu, Guntur - 522007, Guntur District, A.P., have changed my name to KONDAVEETI INYASAMMA. Hereafter my name is known as KONDAVEETI INYASAMMA.

CHANGE OF NAME

I, KURRA SAROJA (Old Name) W/o. KURRA JAWAHAR LAL, R/o. Flat No.3D, Sapthagiri Sadan, 6th Line, Taraka Rama Nagar, Near JKC College Road, Guntur - 522006, Guntur District, A.P., have changed my name to KODE SAROJA. Hereafter my name is known as KODE SAROJA.

శ్రీ 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి విజయవాడ వారి కోర్టునందు

I.A.472/2022 in O.S. 36/2021

Between :
పద్మనాభుని సంధ్య - పిటీషనర్/2వ ప్రతివాది
మరియు
వెలగపూడి కృష్ణవేణి & Another - రెస్పాండెంట్స్

To
శాఖమూరి శైలజ, W/o. రవికాంత్, R/o. D.No. 4-21-67, 2వ లైన్, చైతన్యపురి, గుంటూరు, గుంటూరుజిల్లా.

పై నెంబరు పిటీషన్‌నందు మీరు 2వ రెస్పాండెంట్/1వ ప్రతివాది అయివున్నారు. పై నెంబరు పిటిషన్‌ను శ్రీకోర్టువారు మీరు పైన చెప్పబడిన కోర్టునందు హాజరు అగు నిమిత్తం ది. 3-2-2023నకు వాయిదా వేసినారు. కావున మీరు పైన చెప్పిన కోర్టునందు ది. 3-2-2023 ఉదయం గం॥10-30ని॥లకు మీరు స్వయముగాకాని మీ ప్లీడరుగారి ద్వారాకాని హాజరు కావలసినదిగా ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. అటులకాని యెడల మీ పరోక్షమున శ్రీకోర్టువారు పై నెంబరు పిటీషన్‌ను తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
కోర్టు : 7వ అదనపు సివిల్ జడ్జి, విజయవాడ
వాయిదా : 3-2-2023, ఉ॥ 10-30ని॥లకు
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
యలమంచిలి రామకృష్ణ
అన్నం ఏడుకొండలరావు,
న్యాయవాదులు (పిటిషనర్ తరఫు), విజయవాడ

శ్రీ 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి విజయవాడ వారి కోర్టునందు

I.A.473/2022 in O.S. 36/2021

Between :
పద్మనాభుని సంధ్య - పిటీషనర్/2వ ప్రతివాది
మరియు
వెలగపూడి కృష్ణవేణి & Another - రెస్పాండెంట్స్

To
శాఖమూరి శైలజ, W/o. రవికాంత్, R/o. D.No. 4-21-67, 2వ లైన్, చైతన్యపురి, గుంటూరు, గుంటూరుజిల్లా.

పై నెంబరు పిటీషన్‌నందు మీరు 2వ రెస్పాండెంట్/1వ ప్రతివాది అయివున్నారు. పై నెంబరు పిటిషన్‌ను శ్రీకోర్టువారు మీరు పైన చెప్పబడిన కోర్టునందు హాజరు అగు నిమిత్తం ది. 3-2-2023నకు వాయిదా వేసినారు. కావున మీరు పైన చెప్పిన కోర్టునందు ది. 3-2-2023 ఉదయం గం॥10-30ని॥లకు మీరు స్వయముగా కాని మీ ప్లీడరుగారి ద్వారాకాని హాజరు కావలసినదిగా ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. అటులకాని యెడల మీ పరోక్షమున శ్రీకోర్టువారు పై నెంబరు పిటీషన్‌ను తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
కోర్టు : 7వ అదనపు సివిల్ జడ్జి, విజయవాడ
వాయిదా : 3-2-2023, ఉ॥ 10-30ని॥లకు
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
యలమంచిలి రామకృష్ణ
అన్నం ఏడుకొండలరావు,
న్యాయవాదులు (పిటిషనర్ తరఫు), విజయవాడ

విశాలాంధ్ర

పల్నాడు జిల్లా

సీఎం సభ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-శావల్యాపురం : ఈ నెల 30వ తేదీన వినుకొండలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్న జగనన్న చేదోడు నాలుగవ విడత కార్యక్రమం, బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి సీఎం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్య, తహశీల్దార్ షేక్ జాన్ సైదులు, ఎంఈఓ మద్దికుంట సాంబశివరావు, ఏఓ రామినేని రామారావు, ఏపీఓ రాజు, ఈఓపీఆర్‌డీ పొట్టేపాలెం సుగుణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, వీఓఏఓలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

విశాలాంధ్ర-శావల్యాపురం : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డును అందుకోవడం అభినందనీయమని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని శానంపూడి గ్రామ సచివాలయంలో ఇంజనీర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ నుంచి ఉత్తమ సేవా పురస్కారాన్ని గురువారం అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్య ఆధ్వర్యంలో బాలకృష్ణ, హేమలత దంపతులను శాలువా కప్పి, మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ బాలకృష్ణ సాధించిన అవార్డును స్ఫూర్తిగా తీసుకుని మిగతా ఉద్యోగులు కూడా అవార్డులు పొందడానికి కృషి చేయాలన్నారు. తహశీల్దార్ షేక్ జాన్‌సైదులు, ఎంఈఓ మద్దికుంట సాంబశివరావు, ఏఓ రామినేని రామారావు, ఈఓపీఆర్డి పొట్టేపాలెం సుగుణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది అభినందించారు.

ఉత్తమ ఇంజనీర్‌గా శ్రీనివాసరెడ్డికి అవార్డు

విశాలాంధ్ర-వెల్దుర్తి : పంచాయతీరాజ్ విభాగంలో ఇంజనీర్‌గా పనిచేస్తున్న పాశం శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఇంజనీర్‌గా అవార్డునిచ్చింది. ఈ మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ రిపబ్లిక్ డే సందర్భంగా అవార్డును అందజేశారు. పంచాయతీ రాజ్‌లో ఏఈగా పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డికి ఉత్తమ అవార్డు రావడం వరుసగా 5వ సారి. తన విధి నిర్వహణలో సహాయ సహకారాలు అందిస్తున్న అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను వెల్దుర్తి ఎంపీపీ చింత శివరామయ్య, ఎంపీడీవో ప్రసాదరావు, తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు అభినందించారు.

పీవీ సుబ్బారావుకు తానా సాహితీ సభలో అవకాశం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త, సాహితీ విమర్శకులు డాక్టర్ పీవీ సుబ్బారావుకు ఈ నెల 29న ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు సాహిత్యం సౌరభంలో పాల్గొనే అవకాశం కలిగింది. ఆన్‌లైన్‌లో నిర్వహించే ఈ సాహిత్య వేదికలో సుబ్బరావు మినీ కవిత అంశంపై మాట్లాడనున్నారు. అనేక మంది తెలుగు భాష ప్రముఖులు మాట్లాడే ఈ వేదికపై డాక్టర్ పీవీ మినీ కవితపై విలువైన విశ్లేషణ చేయనున్నారు. అనిశెట్టి సాహిత్యంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందిన పీవీ గత ఏడాది ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన తెలుగు భాష విశిష్ట పురస్కారం అందు కున్నారు. అంతకు ముందు ఉగాది పురస్కారం పొందారు. పీవీకి తానా వేదికపై మాట్లాడే అవకాశం రావడం పట్ల స్థానిక సాహితీవేత్తలు అభినందనలు తెలిపారు.

లోకేష్ పాదయాత్రకు నవతరం పార్టీ మద్దతు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని నవతరం పార్టీ భావిస్తోందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కావాలని ఆనాడు జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేశారని, నేడు ప్రజా సమస్యలపై పోరాడేందుకు నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర ప్రారంభించినట్లు రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. పాదయాత్ర గురించి విమర్శించే అర్హత వైసీపీకి లేదని స్పష్టం చేశారు. లోకేష్ కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు చేపట్టిన పాదయాత్రకు సంపూర్ణంగా సంఘీభావం ప్రకటించారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

విశాలాంధ్ర-బెల్లంకొండ : రోడ్డు భద్రత నియమాలు ప్రతిఒక్కరూ పాటించాలని ఎస్సై సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం బెల్లంకొండలో జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి, డీఎస్పీ ఆదినారాయణ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు, ఆటో డ్రైవర్లకు అవగాహన నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, వారు డంకన్ డ్రైవ్‌లో పట్టుబడితే శిక్ష తప్పదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడంలో బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపినా, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించిన చట్టరీత్యా నేరమన్నారు. లైసెన్స్ లేకుండా వావానాలు నడపరాదని, ఆధార పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బెన్హర్ బాబు, హెడ్ కానిస్టేబుల్స్ హుస్సేన్, కోటేశ్వరరావు, సుధారాణి, కానిస్టేబుల్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రికల్స్ డే

విశాలాంధ్ర-చెరుకుపల్లి : ఎంతోమందికి ఉపాధి కల్పించిన విద్యుత్ పని దానిని కనిపెట్టిన థామస్ అల్వా ఎడిషన్‌కు విద్యుత్ కార్మికులందరూ రుణపడి ఉంటారని మండల ఎలక్ట్రికల్స్ ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మల వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని విద్యుత్ కార్మికులందరూ ఎలక్ట్రికల్ డేను ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ థామస్ అల్వా ఎడిసన్ విద్యుత్ బల్బును కనిపెట్టిన రోజును ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రికల్స్ డేగా జరుపుకుంటున్నట్టు ఆయన అన్నారు. ఎంతోమంది కార్మికులు ఈ పనిని నమ్ముకొని కుటుంబాలను పోషించుకుంటున్నారని వారికి ప్రభుత్వం కూడా చేయూత అందించాలని కోరారు. రుణ సదుపాయం కలిగించి ఆదుకోవాలన్నారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఏసుబాబు, కార్యదర్శి మురళీకృష్ణ, జాయింట్ సెక్రెటరీ రమణ పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాల ధరల నిర్ధారణపై జేసీ సమీక్ష

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాలో వ్యవసాయ యాంత్రీకరణ సరఫరా చేయు వ్యవసాయ పరికరాల ధరలపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వ్యవసాయ పరికరాల ఉత్పత్తిదారులు, డీలర్లతో రైతులకు అవసరమైన యంత్రాల కొనుగోలు విషయంపై ధరలను ఖరారు చేసేందుకు సమావేశంలో చర్చించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఈ సమావేశానికి 28 మంది డీలర్లు హాజరయ్యారు. వ్యవసాయ పరికరాలు ఉత్పత్తి అయ్యే కంపెనీల ధరలకు, బయట మార్కెట్లో రైతులకు లభించే యంత్ర పరికరాల ధరల వ్యత్యాసాన్ని పరిశీలన చేసి చూశారు. రైతు భరోసా కేంద్రాలలోని కస్టమ్ హైరింగ్ సెంటర్స్ ద్వారా రైతు గ్రూపులకు వీటిని అందించేందుకు, తగిన సహకారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. రైతులకు ప్రభుత్వం యంత్ర పరికరాల కొనుగోలుకు 40శాతం శాతం సబ్సిడీ విడుదల చేయనుందని పేర్కొన్నారు. వ్యవసాయ పరికరాలు అవసరమైన రైతులు ముందుగానే 50శాతం నగదును బ్యాంకులో జమ చేయడం ద్వారా, మిగతా 50శాతం రైతులకు బ్యాంకులు రుణంగా అందించనున్నాయన్నారు. రైతులకు యంత్ర పరికరాలు కొనుగోలు చేసిన వెంటనే ప్రభుత్వం నుండి సబ్సిడీ 40 శాతం వారి బ్యాంకు ఖాతాలో జమ చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమం అంతా పారదర్శకతతో ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తుందని జాయింట్ కలెక్టర్ వెల్లడించారు. వ్యవసాయ పరికరాల ఉత్పత్తి కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వ్యవసాయ శాఖకు కొటేషన్లు ధరలను నిర్ణయించి పంపారని, వాటికి బహిరంగ మార్కెట్లో ఉన్న ధరకు ఉన్న వ్యత్యాసం గమనించి, ప్రభుత్వం నుంచి వెంటనే రైతుల ఖాతాల్లో యంత్ర పరికరాలు కొనుగోలు నగదు సబ్సిడీ జమవుతున్నందున, రైతులంతా యంత్ర పరికరాలు కొనుగోలుకు ఆసక్తి చెబుతున్నారని జాయింట్ కలెక్టర్ వివరించారు. రైతు భరోసా కేంద్రాల సహకారంతో వ్యవసాయ సాగు చేసుకునేందుకు యంత్ర పరికరాలు రైతులందరికీ ఉపయోగ పడేలా, కస్టమ్ హైరింగ్ సెంటర్స్ ద్వారా అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. సమావేశంలో చైర్మన్ హోదాలో జిల్లా జాయింట్ కలెక్టర్, కన్వీనర్ హోదాలో వ్యవసాయ అధికారి, సభ్యులుగా వ్యవసాయ శాఖ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త, ఏపీ ఆగ్రోస్ డి.ఎం, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సభ్యులుగా తమ విధులను నిర్వహించి రైతులందరికీ మెరుగైన సేవలను అందిస్తారని జిల్లా జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళి, వ్యవసాయ యంత్ర పరికరాల కంపినీ ప్రతినిధులు, డీలర్లు, ఏడీఏలు తదితరులు పాల్గొన్నారు.

జీఓ నెంబర్ 1 తక్షణమే రద్దు చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసిన అప్రజాస్వామిక జీవో నెంబర్ 1ను తక్షణమే రద్దు చేయాలని డిమాం డ్ చేస్తూ సీపీఐ టౌన్ సెక్రటరీ జె. కృష్ణ నాయక్ అధ్యక్షతన పీడీఎం, ఎంసీపీఐ, సీటీయూ, ఆర్‌టీఐ తది తర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పిడుగురాళ్ల తహ శీల్దార్ కార్యాలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎం రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 1తో భావవ్యక్తీకరణ స్వేచ్ఛను, నిరసన తెలియజేసే స్వేచ్ఛను, రాజ్యాంగ హక్కులను పూర్తిగా నిషేధిస్తూ జగన్ సర్కారు నియంత్రత్వ పోకడలకు బాటలు వేస్తూ ఇటువంటి జీఓను తీసుకురావడం జరిగిందన్నారు. దీని ద్వారా భావ ప్రకటన స్వేచ్ఛకు తీవ్ర నష్టం వాటి ల్లుతుందని, ప్రజలు, ప్రజాస్వామ్యకవాదులు, మేధావుల గొంతుకులను, హక్కులను హరించి వేసే దురుద్దేశంతో ఈ జీఓను తీసుకొచ్చారని అన్నారు. ఇటువంటి జీఓతో ప్రజా ఉద్యమాలు అణిచివేయలే రని, వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ, రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా జీవో ఉందని ప్రభుత్వానికి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే ఇటువంటి చీకటి జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎంసీపీఐ జిల్లా అధ్యక్షులు ఓర్సు కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం కాలం చెల్లిన పోలీస్ చట్టం ఆధారంగా జీవోలను తీసుకొచ్చి ప్రజా హక్కులు హరించడానికి నియంతృత్వ విధానా లను కొనసాగించడానికి ప్రయత్నం చేస్తున్నారని, ఇటువంటి ప్రయత్నాలు ప్రభు త్వాలు విరమించుకొని జీవో నెంబర్ 1ను భేషరతుగా రద్దు చేయకపోతే ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వ ర్యంలో ఐక్య కార్యచరణ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీఐ కుమార్, సీటీయూ నాయకులు నారాయణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు రూ.ఐదు లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-వినుకొండ: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు జగనన్న కాలనీ ఇళ్ల లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాల్సిందేనని, ఇసుక, సిమెంటు, ఇనుము ఉచితంగా ఇవ్వాలని సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపుమేరకు శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ఐదు లక్షలు ఇవ్వాలనే అర్జీలపై సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్న కాలనీ ఇళ్ల లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఆయన ఇచ్చే రూ.1,80,000 ఇంటి నిర్మాణ కూలీకి చాలటం లేదని ఐదు లక్షల ఇస్తే ఎలాగోలా ఇల్లు కట్టుకుంటామని లబ్ధిదారులు అన్నారని వారన్నారు. అలాగే రాష్ట్రంలో లక్షలాదిగా కట్టబడి ఉన్న టిట్కో గృహాలను 500 నుండి 50 వేల రూపాయల వరకు డిపాజిట్ చేసి ఉన్న లబ్ధిదారులకు అచట మౌలిక వసతులు ఏర్పాటు చేసి వెంటనే పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ కాలనీ మొత్తం ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి సంతకాల సేకరణ చేశారు. సీపీఐ నాయకులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఆర్.వందనం, ఏ. పవన్ కుమార్, షేక్ మస్తాన్, కే. మల్లికార్జున, రమణమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

మద్యం అమ్ముతూ దొరికిన వలంటీర్

విశాలాంధ్ర-చెరుకుపల్లి : గణతంత్ర దినోత్సవం రోజున మద్యం అమ్ముతూ ఎక్సైజ్ అధికారులకు దొరికిన వలంటీర్ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ సీఐ దేవర శ్రీనివాస్ కథనం ప్రకారం మద్యం షాపులు మూసివేయడంతో మద్యం ప్రియులకు అధిక ధరకు మందు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న వారిపై దాడులు నిర్వహించామన్నారు. దీనిలో భాగంగా చెరుకుపల్లి కొత్తపేట క్లస్టర్ సి 9 వలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న కూరపాటి నోవా బాబును మద్యం అమ్ముతున్న సమయంలో అదుపులోకి తీసుకొని మద్యం సీసాలను స్వాధీనంపరుచుకొని అతనిపై కేసు నమోదు చేశామన్నారు. రాత్రి సమయాలలో అధిక ధరకు మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణ

విశాలాంధ్ర-వినుకొండ: గురువారం జరిగిన చిత్తూరు డిస్టిక్ (అన్నమయ్య జిల్లా) మదనపల్లిలో అండర్ 17 స్కూల్ గేమ్స్‌లో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. స్థానిక నిర్మల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా సెకండ్ ప్లేస్ ఆడిన వారిలో లక్ష్మీ భవాని, శశి సాయి దీపిక హవిలా వైష్ణవి ఉన్నారు. నలుగురు విద్యార్థుల్లో లక్ష్మీ భవాని జాతీయ స్థాయికి సెలెక్ట్ అయింది. వారిని సిస్టర్ హెచ్‌ఎం చిన్ని రాణి సిస్టర్. కరస్పాండెంట్ దేనిస్ సిస్టర్ సుపీరియర్ కాస్పర్ సిస్టర్ అభినందించారు మార్నింగ్ ఈవినింగ్ హాలిడేస్‌లో ప్రాక్టీస్ చేస్తూ ఈ రిజల్ట్ రావడం జరిగింది.

బాధిత కుటుంబానికి టీడీపీ చేయూత

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక నందమూరి ఫాన్స్ అసోసియేషన్ బాలయ్య అభిమానులు ఇటీవల పల్నాడు రోడ్డు కరెంట్ ఆఫీస్ వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సర్వం కోల్పోయిన రాగి దుర్గా కోటేశ్వరరావు కుటుంబానికి సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 30 వేల రూపాయల ఆర్థిక సహాయం, గుంటూరు జిల్లా (డిఎల్‌డిఎ) చైర్మన్ లగడపాటి వెంకట్రావు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాస్, గంగినేని రాఘవ, నల్లబోతుల శ్రీనివాసరావు, వంకాయలపాటి రామకృష్ణ, బొట్లగుంట శ్రీను, మద్దుకూరి బ్రహ్మం, ముత్తినేని సుబ్బారావు, మారేడు సురేష్, వీరగంధం ప్రశాంత్, మన్యం వెంకట్, బోడెపూడి నాగేశ్వరరావు, గుత్తా శ్రీకాంత్, అడ్డగిరి తారక్, దేవరపల్లి కిషోర్, పరిటాల యవసేన నాయకులు పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

విశాలాంధ్ర-వినుకొండ: జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అదేశాలతో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్నా యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ వినుకొండ పట్టణ తెలుగు యువత అధ్వర్యంలో స్థానిక కొండమెట్ల వద్ద వెలసిన వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి 101 కొబ్బరి కాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పువ్వాడ కృష్ణ, కౌన్సిలర్లు వాసిరెడ్డి లింగమూర్తి, పులి నాగరాజు, తెలుగు యువత నాయకులు వీరగంధం ఆనంద, గ్యాస్ జాని, తుమాటి కాశీశ్వరావు, డి.కరీముల్లా, కురిచేటి నాగేశ్వరరావు, కంచర్ల నవీన్, పల్లా అనిల్, కనపర్తి నాగరాజు, కనికరపు శ్రీనివాసరావు, పొదిలి కొండలు, తోమంద్రు మణి, షేక్ ఫరూక్, ఇమ్రాన్, దావీదు, అశోక్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

విశాలాంధ్ర-నూజెండ్ల: ట్రాక్టర్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ములకలూరులో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ములకలూరు గ్రామానికి చెందిన బొపూడి సుబ్బారావు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో శుక్రవారం వ్యవసాయ పనుల నిమిత్తం భార్య శేషమ్మతో కలిసి పొలం వెళ్లి పనులు ముగించుకొని తిరిగి వచ్చే క్రమంలో ములకలూరు నుంచి వినుకొండ వెళ్తున్న ట్రాక్టర్ గ్రామ సమీపాన గల మలుపు వద్ద ద్వీచక్ర వాహనానికి తగలడంతో సుబ్బారావు అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్రవాహనంపై ఉన్న శేషమ్మకు గాయాలైనాయి. మృతునికి భార్య, కుమారుడు గలరు.

యువత మంచి మార్గంలో నడవాలి..

విశాలాంధ్ర-సత్తెనపల్లి : యువత మంచి మార్గంలో ముందుకు సాగాలని సబ్ ఇన్‌స్పెక్టర్ ఆలా రఘుపతి రావు అన్నారు. సత్తనపల్లిలోని వేద ఆడిటోరియంలో నెహ్రూ యువ కేంద్రం గుంటూరు సౌజన్యంతో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో శుక్రవారం యూత్ లీడర్షిప్-కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌పై యువతకు మూడు రోజుల శిక్షణ తరగతులను ఎస్సై ప్రారంభించారు. సందర్భంగా రఘుపతిరావు మాట్లాడుతూ యువత చెడు మార్గాల వైపు ఆకర్షితులై నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని రఘుపతిరావు అన్నారు. యువతలో నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలు పెంపొందించటం, భావం వ్యక్తీకరణ, ఆర్థిక, సామాజిక వ్యవస్థలు, డిజిటల్ లిటరసీ, స్వచ్ఛంద సేవ ద్వారా కమ్యూనిటీ డెవలప్‌ంట్ చేయడం వంటి అంశాలపై యువతకు అవగాహన కల్పించారు. ఇలాంటి అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలన్నారు. కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చింతాడ సూర్యప్రకాష్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర ద్వారా జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో భాగమైనందుకు ఆనందముగా ఉందన్నారు. జన చైతన్య సమితి ఫౌండర్ ప్రెసిడెంట్ దాసరి విజయ్ బెన్నీబాబు మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం మూడు రోజులు పాటు జరగనుందని, శిక్షణలో పాల్గొన్న ప్రతిఒక్కరికి మెటీరియల్, నెహ్రూ యువ కేంద్ర ద్వారా సర్టిఫికెట్స్ అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరుగింటి విజయశాంతి, ఎస్‌కే మస్తాన్ వలి, జన చైతన్య సమితి కో ఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పౌరాణిక నాటకాలను ఆదరించాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల : పౌరాణిక నాటకాలను ప్రజలు ఆదరించాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక బోసుబొమ్మ సెంటర్‌లో గురువారం రాత్రి సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అంతరించిపోతున్న నేటి తరంలో పౌరాణిక నాటకమైన సత్యహరిశ్చంద్ర నాటకం ప్రదర్శించటం అభినందనీయమని అన్నారు. ప్రముఖ పౌరాణిక కళాకారులు డీవీ నరసరాజు, చీమకుర్తి నాగేశ్వరరావు వంటివారు సత్యహరిశ్చంద్ర పాత్రలను పోషించి వన్నెతెచ్చారు. వారు పోషించిన ఆ పాత్రల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ సీనియర్ నాయకులు చపారపు గోపాలరెడ్డి, మండల నాయకులు మేడికొండ శ్రీనివాసరెడ్డి, పోతుమంచి రాధాకృష్ణంరాజు, శ్రీనివాసరాజు, కళాకారులు, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న చేదోడుకు సమయం పొడిగించాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : జగనన్న చేదోడు పథకానికి దరఖాస్తు సమయాన్ని పొడిగించాలని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధరం అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జగనన్న చేదోడు పథకానికి దరఖాస్తు చేసుకునే ప్రక్రియను ప్రభుత్వం కేవలం మూడు రోజులు సమయం ఇవ్వటం దారుణమని అన్నారు. అందులో ఒక రోజు పబ్లిక్ హాలిడే కావడం దరఖాస్తుదారులకు చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. పాత కొత్త లబ్ధిదారులు నుంచి వేలిముద్రల సేకరణ ఇదే సమయంలో పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసిందని, లబ్ధిదారులు కుల, ఆదాయపు ధ్రువీకరణ పత్రాలు లేబర్ సర్టిఫికెట్ సమర్పించాలని సచివాలయం వద్దకు వెళితే 15 రోజులు నుంచి నెల రోజులు పడుతుందని చెప్పటంతో బడుగు బలహీన వర్గాల చేతివృత్తిదారులు ఆందోళనకు గురి అవుతున్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి పథకానికి దరఖాస్తు చేసుకొనే వారికి సౌలభ్యం కోసం మరింత సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రశంసాపత్రం అందుకున్న రాజు

విశాలాంధ్ర-దుర్గి : పల్నాడు జిల్లా కేంద్రం నర్సరావుపేటలో అంబేద్కర్ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్లో గురువారం కలెక్టర్ శివశంకర్ లోతేటి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రశంసాపత్రాన్ని ఎస్.పురుషోత్తమ రాజు అందుకున్నాడు. దుర్గి మండల పరిషత్ కార్యాలయంలో రాజు సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నతాధికారులు అడిగిన సమాచారాన్ని సకాలంలో అందించడంతో ఆయన సేవలను గుర్తించి 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయనను ఉత్తమ ఉద్యోగి అవార్డుకు ఎంపిక చేశారు. ఆయనను కార్యాలయ అధికారులు అభినందించారు.

షేక్ జిలానికి ఘనసన్మానం

విశాలాంధ్ర-వినుకొండ: మాజీ శాసనసభ్యులు జి.వి ఆంజనేయులు ఆశీస్సులతో టీడీపీ తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన షేక్ జానీని శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాని చేసిన సేవా కార్యక్రమాలను రాష్ట్ర కార్యదర్శి షమీమ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు పి.వి సురేష్, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి సౌదాగర్ జానీ బాషా కొనియాడుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.

వామపక్షవాది శాస్త్రికి ఘన నివాళి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : వామపక్ష వాది, సత్తెనపల్లి మాజీ సర్పంచి డాక్టర్ చతుర్వేదుల సీతారామ శాస్త్రి(జండు శాస్త్రి) 53వ వర్ధంతి సందర్భంగా తాలూకా సెంటర్లోని ఆయన విగ్రహానికి పలు రాజకీయ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు. రైతు సంఘ నాయకులు గద్దె చలమయ్య, సీపీఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు నరిశేటి వేణుగోపాల్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెద్ద కరివ ఖల్లా, కాంగ్రెస్ జిల్లా నాయకులు చాన్ భాష, ఏపీపీలు బగ్గి నరసింహారావు, ప్రసాద్ నాయక్, న్యాయవాదులు పి.వెంకట కోటయ్య, ఆర్.శివ నాగేశ్వరరావు, మణి బాబు, ఏఐటీయూసీ సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, సీపీఎం పట్టణ కార్యదర్శి ధరణి కోట విమల, మండల కార్యదర్శి పెంట్యాల మహేష్, సీఐటీయూ నాయకులు పురుషోత్తం, అంబేద్కర్ సంఘ నాయకులు పాల్ రాజ్, చేనేత కార్మిక సంఘం నాయకులు ధర్మయ్య ప్రభాకర్, పట్టణ ప్రముఖులు నరిశేటి తాండవ కృష్ణ, వైసీపీ నాయకులు ఆకుల హనుమంతరావు, యువజన సంఘం నాయకులు కంబాల ఆనంద్, సీపీఎం నాయకులు, మామిడి జగన్నాథం శాస్త్రి వర్ధంతి నిర్వాహకులు పులిపాటి ప్రకాష్, పాకాలపాడు రెడ్డి పాల్గొన్నారు. శాస్త్రి కుటుంబ సభ్యులు ప్రజలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో నరిశేటి తాండవకృష్ణ ఆర్థిక సాయంతో మాతృశ్రీ వల్లమాంబ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు.

పొగమంచే శాపమైంది...

- ఘోర రోడ్డు ప్రమాదం
- ఇద్దరు చిన్నారుల మృతి
- 11 మందికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-వెల్దుర్తి : వివాహ వేడుకలకు బయలుదేరి కనుల పండగగా జరిగే వివాహాన్ని చూడకుండానే రోడ్డు ప్రమాదంలో ఇరువురు చిన్నారులు గోరంట్ల హరీష్(10), లింగా జశ్వితలు(9) కన్ను మూశారు. వివరాల్లోకి వెళితే పల్నాడు జిల్లా దుర్గి మండలం ముటుకూరు గ్రామానికి చెందిన జిల్లెలమూడి వీరబాబు వివాహానికి కుటుంబ సభ్యులు, వెల్దుర్తి మండలంలోని సిరిగిరిపాడు గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయానికి తమ స్వగ్రామం నుంచి స్కార్పియో వాహనంలో బయలుదేరి తెల్లవారుఝామున వెళుతుండగా, మార్గమధ్యంలో వెల్దుర్తి వద్ద పొగ మంచు కారణంగా నిలిచి ఉన్న టిప్పర్‌ను బలంగా ఢీకొనడంతో ఇరువురు చిన్నారులు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. వాహనంలో ఉన్న మిగతా 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీ హరి తమ సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 వాహనం ద్వారా మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం క్షతగాత్రులను గుంటూరు, నరసరావుపేటకు వైద్య చికిత్స కోసం పంపించారు. మృతి చెందిన చిన్నారులకు మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కొద్దిసేపట్లో వివాహం కోసం వచ్చే తమ బంధువులు అనుకోని విధంగా రోడ్డు ప్రమాదానికి గురవడంతో వారి బంధువులు తీవ్ర బాధకు గురయ్యారు. ఎప్పుడు తమ కళ్ల ముందు తిరుగాడే చిన్నారులు అర్ధాంతరంగా కన్నుమూయడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. క్షతగాత్రులను మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డి వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు.

పాదయాత్ర విజయవంతం కావాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు తలపెట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని టీడీపీ జిల్లా కార్యవర్గ కార్యదర్శి షేక్ ముంతాజ్, మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ అజ్ముల్లా కోరారు. శుక్రవారం ఆమె మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం యువగళం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముంతాజ్ మాట్లాడుతూ మీ వెంటే మేమున్నామంటూ మీ పాదయాత్రకు ప్రజలే సెక్యూరిటీ అని ప్రభుత్వం మీకు ఆంక్షలతో కూడిన అనుమతులు ఇచ్చినప్పటికీ సరైన సెక్యూరిటీ ఏర్పాటు చేయకపోయినప్పటికీ ప్రజలే మీ వెన్ను వెంట ఉంటారని, యువగళం పాదయాత్రకు మద్దతు తెలుపుతుందని ముంతాజ్ అన్నారు. 400 రోజులు 4000 కిలోమీటర్లు పాదయాత్ర తలపెట్టి ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు లోకేష్ అన్న వస్తున్నారని ప్రజలు ప్రతి గ్రామంలో స్వాగతాలు పలికి తమ సమస్యలను విన్నవించుకోవాలని ముంతాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు వెల్లల చెరువు సురేష్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నాల్గొవ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో విజయవాడ
ఓ.యస్.నెం : 1454/2021

బిట్వీన్ :
సుంకర రమేష్ - Plaintiff
మరియు
తడపనేని రామారావు - Defendant
టు,
తడపనేని రామారావు తండ్రి రామకృష్ణయ్య, M/s. సాయి గణేష్ డెంటల్ మెటీరీయల్స్ డోర్ నెం : 10-11-12/1, అరండల్‌పేట, నరసరావుపేట - 522601

పై నెంబరు ఓ.యస్ 1454/2021లో Defendant అయిన మీకు ఎన్ని పర్యాయములు శ్రీకోర్టు వారి ద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయుటకు వాయిదా అయి వున్నది. ది.09-03-2023వ తేదీన ఉదయం 10.30ని॥లకు సదరు పై కోర్టునందు ఓ.యస్ 1454/2021లో Defendant అయిన మీరు లేక మీ తరపున న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమునందు తీర్మానించగలరు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 09-03-2023

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
చనుమోలు జగదీష్, అడ్వకేట్
డోర్ నెం : 29-14-24, ఫస్ట్ ఫ్లోర్
ఐ.వి.ప్యాలెస్ ఎదురు, ప్రకాశంరోడ్,
గవర్నర్‌పేట, విజయవాడ - 520002.
సెల్ : 9866682222

చిలకలూరిపేట పురపాలక సంఘం

ROC.No : 370/Works/2022/E1 Date : 27.01.2023

e-PROCUREMENT NOTICE

I)
1. Number of Works : 12 (Recall)
2. Estimate Contract Value : Rs. 1,44,80,247/-.
3. Name of Work : Construction of GTS, Roads, Drains & Culverts at various places in Chilakaluripet Municipalty Under GGMP, 15th FC General Funds.
4. Bid Document downloading Start date : 28.01.2023 11.00AM
5. Bid Document downloading End date : 04.02.2023 04.00 PM.
6. Bid Submission Closing date :04.02.2023 04.30 PM.

II)
1. Number of Works : 2 (New)
2. Estimate Contract Value : Rs. 11,12,517/-.
3. Name of Work : Construction of Roads and Drains at various places in Chilakaluripet Municipalty under General Funds.
4. Bid Document downloading Start date : 28.01.2023 11.00AM
5. Bid Document downloading End date : 13.02.2023 04.00 PM.
6. Bid Submission Closing date :13.02.2023 04.30 PM.
7. Name and Address of the Office : Sri .Ch.Govinda Rao, Commissioner, Chilakaluripet Municipality, Chilakaluripet, Ph : 08647- 253994,9849907247

For other details visit https:\tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్..... స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్..... స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Commissioner
Chilakaluripet Municipality

జగనన్న లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారులకు రూ. 5 లక్షలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్య దర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. బాపట్ల పట్టణంలో శనివారం జిల్లా కౌన్సిల్ సమావేశం నియోజకవర్గ అధ్యక్షుడు దుండి కనకారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శిరవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ పాల్గొన్నారు. అనంతరం సింగరకొండ మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల నేరవేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.1.80 లక్షలకే ఇంటి నిర్మాణం పూర్తవుతుందా అని ప్రశ్నించారు. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని 30వ తేదీన జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా విశాఖ ఉక్కు ప్రవేటీకరణని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 6న జరిగే కార్యక్రమంలో ప్రజావాణి వినిపించాలని కోరారు. సీపీఐ సభ్యత్వ పునరుద్దరణ వేగవంతం చేసి నూతన సభ్యుల సభ్యత్వాన్ని నెలాఖరులోపు రాష్ట్ర పార్టీకి సభ్యత్వం చెల్లించాలని పార్టీ కార్యకర్తలకు తెలిపారు. ఈ కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలపై ఏకీగ్రవంగా తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల శామ్యూల్, జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా, నాయకులు తుమ్మల పూర్ణ చంద్రశేఖర రావు, చిరమల ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నాయకుల దుర్మార్గపు ఆలోచన జీవనభృతికి ప్రమాదం

విశాలాంధ్ర - బాపట్ల : కొందరు రాజకీయ నాయకుల దుర్మార్గ ఆలోచనలతో బీసీల్లో కొంతమంది చేతి వృత్తిదారుల జీవనభృతి ప్రమాదభరితంగా మారుతుందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. కొల్లూరు మండలం గాజులలంక, పోతర్లంక గ్రామాల్లోని పల్లేకార్ల మధ్య జరుగుతున్న వివాదం పరిష్కారం దిశగా శుక్రవారం రెండు గ్రామాల పెద్దలతో బీసీ నేతలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల పల్లేకార్ల అభిప్రాయాలను, సమస్యల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఐలా వల నదీ ప్రవాహ ప్రాంతంలో వేయకూడదని నిబంధనలు ఉన్నాయని, రెండు గ్రామాల ప్రజలు తప్పక ఆచరించాలని ఇరువర్గాల వారికి ఆయన సూచించారు. విభేదాల వలన వారి జీవనభృతి దుర్భరంగా మారిందని, అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే సరైన ప్రణాళిక రూపొందించాలన్నారు. జరుగుతున్న సమస్యలను ఎఫ్డీవోతో ఆయన ఫోన్లో మాట్లాడారు. ఆమె స్పందిస్తూ వారి జీవన భృతిపై తాము నిబద్ధతతో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని ఆయన వివరించారు. అందరూ కలిసి పనిచేస్తామని ఇరువర్గాల పెద్దలు మాటిచ్చారన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం నేత వీరమళ్ల చంద్రమౌళి, వేమూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మురాల వాసుదేవ్, బాపట్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల మహేష్, బాపట్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడు ఎన్ఎస్‌పి రాజు, కొల్లూరు మండలం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పడమట శివశంకరరావు, పోతర్లంక గ్రామ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రిషన్ డే వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల : స్థానిక పెయింటర్స్ కాలనీలో శుక్రవారం ఎలక్ట్రిషన్ డే ఘనంగా నిర్వహించారు. విద్యుత్తు శాఖ ఏడిఈ బి. హరి ప్రసాద్, పట్టణ ఏ.ఈ పెరుగు శ్రీనివాసరావు పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్తు శాఖ నూతన నిబంధనల ప్రకారం దిశానిర్దేశం చేశారు. 1880 సంవత్సరం జనవరి 27న బల్బును తయారుచేసి ఆరోజు బల్బుకు పేటెంట్ పొందారన్నారు. ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ జనవరి 27 ఎలక్ట్రిషన్ డేగా గుర్తించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎలక్ట్రీషియన్స్ ఎం శ్రీధర్, రవిబాబు, జి. సామ్సన్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుడి. శేషాచార్యులు, ఉపాధ్యక్షులు ఒంగోలు రాఘవేంద్ర రావు, కార్యదర్శిగుమ్మలపూడి శివప్రసాద్,ఉప కార్యదర్శి వాకా వినోద్, కోశాధికారి బోయిన మురళీకృష్ణ, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని వేటపాలెం రాక

విశాలాంధ్ర - బాపట్ల : ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు శనివారం వేటపాలెంలోని గ్రంథాలయాన్ని పరిశీలించనున్నారని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ పౌర సంబంధాల అధికారి టి. మోహన్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు వేటపాలెం చేరుకుని గ్రంథాయలంలో పుస్తకాలను పురాతన వస్తువులను పరిశీలించనున్నట్లు తెలిపారు.

రోడ్డు భద్రతా వారోత్సవాలు

విశాలాంధ్ర - నకరికల్లు : మండల కేంద్రమైన నకరికల్లులో శుక్రవారం రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించారు. సి.ఐ. ఉమేష్, ఎస్.ఐ. సురేష్‌ల ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు యువత, ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. వాహనాలు నడిపే వారు తప్పక లైసెన్స్, వాహన పత్రాలు కలిగి ఉండాలన్నారు. ప్రాణాలు ఎంతో విలువైనవని వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తగా డ్రైవ్ చేయాలన్నారు. వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర-ముప్పాళ్ల : అభినందన ఆర్ఫన్ అండ్ నీడీ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ముప్పాళ్ళ ఎస్సీ కాలనీలో 50 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, కథల పుస్తకాలు, కాఫీ రైటింగ్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు కె.సురేంద్ర బాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కాలనీలలో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదుకునేందుకు, పేదల అభ్యున్నతికి అభినందన ఆర్ఫన్ అండ్ నీడీ సేవా సొసైటీ కృషి చేస్తున్నారు. కార్యక్రమంలో సభ్యులు మన్నం కోటేశ్వరరావు, పి.రామారావు, బక్కా రాజు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్లో పరీక్ష పే చర్చ

విశాలాంధ్ర-తాడికొండ : మండల పరిధిలోని పొన్నెకల్లు గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం పరీక్ష పే చర్చ కార్యక్రమం జరిగింది. పరీక్షలకు ముందు విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు 2018 నుంచి దేశ ప్రధాని నరేంద్ర మోదీ దీనిని కొనసాగిస్తున్నారు. కార్యక్రమానికి బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి సాధినేని యామిని శర్మ హాజరయ్యారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు షేక్ శివ బాబు, ప్రకాష్ రావు, నాంచారయ్య, ప్రధానోపాధ్యాయులు అలీం పాల్గొన్నారు.

ఎన్నారైలో హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ వర్క్ షాప్

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి ఎన్నారై అకాడెమీ ఆఫ్ సైన్సెస్‌లో జనరల్ సర్జరీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సర్జికల్ స్కిల్ ల్యాబ్లో హ్యాండ్స్ ఆన్-అప్పర్ గ్యాస్ట్రో ఇంటెస్టైనల్ ఎండోస్కోపీ మూడు రోజుల వర్క్ షాప్‌ను ప్రారంభించారు. సీనియర్ వైద్యులు ఎండోస్కోపీ యొక్క ప్రాముఖ్యతను పీజీ విద్యార్థులకు తెలిపారు. గత సంవత్సరం నుండి ఈ వర్క్ షాప్స్ జరుపుతున్నారని, రెండూ తెలుగు రాష్ట్రాలలో కలిపి కేవలం ఎన్నారై అకాడెమీ ఆఫ్ సైన్సెస్‌లో మాత్రమే ఈ హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ వర్క్ షాప్స్ జరుగుతున్నాయని తెలిపారు.
పిగ్ స్టమక్ మోడల్స్ మీద విద్యార్థులకు అవగాహన కల్పించి, సీనియర్ వైద్యులు పర్యవేక్షణలో వాటి పని తీరును ప్రాక్టికల్‌గా చేపించారు. ఈ కార్యక్రమానికి ఒలింపస్ కంపెనీ వారు సాంకే తిక సహకారం అందించారు. విభాగాధిపతి డాక్టర్ శివశంకర్, డాక్టర్ సుష్మా, డాక్టర్ అనురూప్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ మల్లిఖార్జున రెడ్డి పాల్గొన్నారు.

నేరస్తులపై నిరంతరం నిఘా ఉంచాలి

- మత్తు పదార్థాల విక్రయాలను అంతం చేయాలి
- వాహన తనిఖీలు ముమ్మరం చేయాలి
- జిల్లా నేర సమీక్షలో ఎస్పీ
- ప్రతిభ కనపరిచిన సిబ్బందికి సత్కారం

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నేరస్థులపై నిరంతరం నిఘా ఉంచి నేరాలు కట్టడి చేయాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. జిల్లాలోని పోలీస్ సిబ్బందితో శుక్రవారం నెలవారీ నేర సమీక్షా సమావేశం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జరిగింది. జిల్లాలో స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న కేసులు, స్పందన పిటిషన్లు, గ్రేవ్ కేసులు, ఫోక్సో కేసులు, చీటింగ్ కేసులు, గుర్తు తెలియని మృతదేహాల శవాల గురించి, మహిళలు, పిల్లల మిస్సింగ్ కేసులపై, నాన్ బెయిలబుల్ వారంటీ కేసులపై పురోగతి, రౌడీ షీటర్లకు సంబంధించిన కేసులు, రోడ్డు ప్రమాదాలు, తీవ్ర నేరలు జరగడానికి అవకాశం ఉన్న కేసులు, సర్కిల్ క్రైమ్ పార్టీల పనితీరు క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన ఫిర్యాదులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. పోక్సో కేసులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, కేసులు దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు. దొంగతనం కేసులను చేదించడానికి జిల్లాలోని ప్రతి సర్కిల్ పరిధిలో నియమించిన క్రైమ్ పార్టీల పనితీరును మెరుగుపడాలన్నారు. సర్కిల్ క్రైమ్ పార్టీల సహకారంతో నేరస్థుల సమాచారం సేకరించి కేసులను చేధించాలన్నారు. కొంతకాలంగా జిల్లాలో ద్విచక్ర వాహనాల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. రాత్రివేళ ఎవరైనా అనుమానంగా తిరుగుతూ ఉంటే వారిని విచారించి ఫింగర్ ప్రింట్ డివైజర్‌తో వేలిముద్రలను సేకరించాలన్నారు. ప్రధాన కూడళ్లలో ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ప్రదేశాలలో నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని ఒకవేళ ఏదైనా నేరం జరిగిన వెంటనే సీసీ కెమెరాలు ఫుటేజ్ ఆధారంగా నేరస్తుడిని గుర్తించి కేసును చేధించవచ్చని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం నాటు సారాపై ఉక్కు పాదం మోపి అనేక ప్రాంతాలలో నాటు సారాను సమూలంగా నిర్మూలించామన్నారు. ప్రస్తుతం జిల్లాలో కొంతమంది వ్యక్తులు గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డారని గంజాయి, ముత్తు పదార్థాలకు విద్యార్థులు, యువకులు బానిసలై విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని కాలేజీలు, పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, చైతన్యం తేవాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై, విక్రయించే వారిపై, వినియోగించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఫిబ్రవరిలో జరగనున్న లోక్ అదాలత్‌కు రాజీ చేయదగిన కేసులలోని ఇరుపక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వివాదాన్ని పరిష్కరించి లోక్ అదాలత్‌తో రాజీ పడేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అసహజ మరణాలకు సంబంధించిన కేసులలో గుర్తుతెలియని శవాల వివరాల కోసం జిల్లాతో పాటు ఇతర జిల్లాలలోని మిస్సింగ్ కేసుల వివరాలను తెలుసుకొని సరిపోల్చుకుని భౌతిక ఆధారాల ద్వారా కేసులు చేదించాలన్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ఉమ్మడి గుంటూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి.మధుసూదనరావు వివిధ కేసుల దర్యాప్తులో పోలీస్ అధికారులకు ఉన్న సందేహాలను నివృతం చేసి పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం జిల్లాలో నేర చేధనలో ఉత్తమ ప్రతిభ కనబరచిన సిబ్బందికి, కానిస్టేబుల్‌లు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పి పి.మహేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ మధుసూదనరావు, బాపట్ల అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. చారుమతి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిహెచ్. పద్మ, డిసిఆర్బి డిఎస్పి జి.లక్ష్మయ్య, బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్స్ ఏ.శ్రీనివాస రావు, పి. శ్రీకాంత్, టి.మురళీకృష్ణ, ఏ.ఆర్.డి ఎస్.పి ఎం.డి.హెచ్ ప్రేమ్ కుమార్, ఎస్సీ-ఎస్టీ సెల్ డిఎస్పి ఏ.వి రమణ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారమే గడపగడపకు మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని మాజీ డిప్యూటీ స్పీకర్ శాసనసభ్యులు రఘుపతి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెదులపల్లి గ్రామంలో గడపగడపకు కార్యక్రమమును ప్రారంభించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి వారికి లభిస్తున్న లబ్ధి వివరాలను బ్రోచర్లను పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు శాసనసభ్యులను పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ ఒక ప్రభుత్వము ప్రజలు వద్దకే వచ్చి పరిపాలన విధానం గురించి ప్రశ్నించడం ఇదే ప్రథమం అన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రధాన లక్షణమని తెలియజేశారు. సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నారా గళం విజయవంతం కావాలి

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ నారా లోకేష్ ప్రతిష్టాత్మంగా చేపట్టిన యువ గళం పాద యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్ర ఆదేశాల మేరకు భారీ కేక్‌ను కట్ చేసి టీడీపీ సేనకు అభినందనలు తెలియజేశారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు కేక్ కట్ చేసి యువ గళం పాదయాత్ర చేపడుతున్న లోకేష్‌కు శుభకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో రాక్షసుడి పాలన నెలకొన్న నేపథ్యంలో సమస్యలను పరిష్కరించడానికి వారి వద్దకే వస్తున్న యువ నాయకుడు నారా లోకేష్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టి 400 రోజుల పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానీపాలెం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ శాఖ ఏఈగా సౌమ్య

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండల గృహ నిర్మాణశాఖ ఎఈగా రావూరి సౌమ్య రేవతి శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. బాపట్ల జిల్లా పిడి కార్యాలయం నుంచి సాధారణ బదిలీపై భట్టిప్రోలుకు విచ్చేసినట్లు ఆమె తెలిపారు. గతంలో ఇక్కడ ఎఈగా పనిచేసిన కె.రామ్మోహనరావు పదోన్నతిపై మంగళగి రికి బదిలీ అయ్యారు.

మకుటం లేని మహారాణి జమున

విశాలాంధ్ర-అమరావతి : సినీ ప్రపంచంలో మకుటం లేని మహారాణిగా, అందాల నటిగా ప్రజానాట్యమండలి నుంచి సినీ రంగ ప్రపంచంలో అడుగుపెడుతూ తన నటన జీవితంలో అనేక కష్టనష్టాలు ఎదుర్కొని ప్రజల హృదయాలలో స్థిరత్వాన్ని పదులుపరచుకున్న మహోన్నతమైన నటి జమున మరణం యావత్ ప్రపంచం జీర్ణించుకోలేనిదని ప్రముఖ నిర్మాత దర్శకులు నటులు వీరెళ్ళ నాగేశ్వరరావు కొనియాడారు. శుక్రవారం అమరావతిలో కళాకారుల సమావేశంలో జమున మరణ వార్త విని జీర్ణించుకోలేకపోయారు. 1936 ఆగస్టు 30న హంపిలో జన్మించిన జమున తెలుగు హిందీ తమిళం కన్నడ తదితర భాషల్లో సుమారు 198 సినిమాలు పైచీలకు నటించి తనకు తానుగా సత్యభామ పేరుతో ప్రజల హృదయాలలో స్థానాన్ని ఏర్పర్చుకున్న నటి జమున అని కొనియాడారు. ఆమె మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి నటరాజ నాట్యమండలి వ్యవస్థాపక కార్యదర్శి బి.రామకృష్ణ, అధ్యక్షులు పొదిలి మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు జాస్తి సత్యమూర్తి, సహాయ కార్యదర్శి గుదే పానయ్య తదితరులు సంతాపం తెలిపారు.

నూతన భవనానికి నీలం సంజీవరెడ్డి పేరు పెట్టండి

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక అమరావతి రోడ్డులో ఉన్న గుంటూరు మెడికల్ కళాశాల మెన్స్ హాస్టల్ పాత భవనం స్థానంలో నూతనంగా నిర్మించబోతున్న భవనానికి మాజీ రాష్ట్రపతి డాక్టర్ నీలం సంజీవరెడ్డి భవనం అని నామకరణం చేయాలని చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా, అవర్ స్టేట్ అవర్ లీడర్, వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు జి.శాంతమూర్తి కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి దేవిలను శుక్రవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పాత భవనాన్ని 1958లో నీలం సంజీవరెడ్డి ప్రారంభించారని, విలువలు కలిగిన నాయకుడుగా గుర్తింపు పొందిన ఆయన పేరును నూతన భవనానికి పెట్టడం సమంజసంగా ఉంటుందని తెలిపారు.

అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రజలకు సమాజానికి ఎనలేని కృషి చేస్తూ సమాజ శ్రేయస్సు, సమాజ రక్షణ కోసం పనిచేస్తున్న పోలీసులపై రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చంనాయుడు అగౌరవపరుస్తూ అసభ్య పదజాలంతో దూషించడం సమంజసం కాదని ఇటువంటి వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని పోలీసులకు క్షమాపణ చెప్పాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోరుగడ్డ అనిల్ కుమార్ హెచ్చరించారు. సమాజంలో ప్రజల ప్రాణమానాలకు రక్షణ కల్పిస్తూ సమాజ పరిరక్షణకు కృషి చేస్తున్న పోలీసుల పట్ల అగౌరవంగా మాట్లాడటం సిగ్గుచేటని ఇటువంటి వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ వ్యవస్థనే అగౌరవపరిచినట్లు అవుతుందన్నారు. పోలీసులకు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో పాదయాత్రను సైతం అడ్డుకొని ప్రజల చేత తగిన బుద్ధి చెప్పిస్తామని హెచ్చరించారు.

ఘనంగా ప్రతిష్ఠామహోత్సవం

విశాలాంధ్ర-రెంటచింతల: మండలంలోని జెట్టిపాలెంలో శుక్రవారం రామాలయం ఆంజనేయ ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుమారు కోటి రూపాయల వ్యయంతో ఐదు రోజులపాటు జరిగిన వేడుకలలో రామాలయం, రెండు ఆంజనేయస్వామి ఆలయాల వద్ద ధ్వజస్తంభ ప్రతిష్ఠ ముత్యాలమ్మ, సుంకిశాల ముత్యాలమ్మ, పోలేరమ్మ, పురందేశ్వరి, చౌడేశ్వరి మూడు పోతురాజు విగ్రహాల ప్రతిష్ఠ, రెండు దేవాలయాల వద్ద యంత్ర ప్రతిష్ఠ వేడుకలు కనుల పండువగా జరిగాయి. ఐదు రోజుల పాటు వేద పండితుడు సాగి నరసింహమూర్తి పర్యవేక్షణలో 80 పురోహితులు హోమాలు, యజ్ఞాలు, సీతారాముల, గోమాత కళ్యాణం చేపట్టారు. సుమారు 11 వేల మందికి అన్నదానం జరిగింది. ఆలయాలలో విద్యుత్తు తోరణాలతో అందంగా తీర్చిదిద్దారు. ఉత్సవాలలో పాల్గొనేందుకు వచ్చిన భక్తులతో జెట్టిపాలెం కిక్కిరిసింది.

అవార్డు గ్రహీతలకు సత్కారం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : విధి నిర్వహణలో క్రమ శిక్షణ బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా గుర్తింపు లభిస్తుందని ఎంపిపి డి.లలితకుమారి, జడ్‌పిటిసి సభ్యురాలు టి.ఉదయ భాస్కరి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు అందుకున్న గ్రామ సచివాలయ ఉద్యోగులను స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సత్కరిం చారు. విధి నిర్వహ ణలో క్రమశిక్షణతో ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు గాను 11 విభాగాలకు చెందిన ఉద్యోగులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఎన్ఆర్ఈజీఎస్ జెఈ జయచంద్ర, విఆర్ఓ నజీనున్నీసా, సచివాలయ కార్యదర్శి అడిగోపుల వెంకటేష్‌బాబు, సర్వేయర్ రాంబాబు, డిజిటల్ అసిస్టెంట్ ఆర్ వెంకటేశ్వరరావు, మహిళా పోలీసు సుధామాధురి, వెల్ఫేర్ అసిసెంట్ చిలకా జోషిబాబు, హెల్త్ అసిస్టెంట్ తులసి, ఎనర్జీ అసిస్టెంట్ జి. పెద్దిరాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్ శివకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయికుమార్, వెటర్నరీ అసిస్టెంట్ మురాల గాయత్రీలను ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి.చంద్రశేఖర్, ఎపిఎం శోభన్‌బాబు, వైస్ ఎంపిపి కె. పిచ్చయ్యశాస్త్రి, ఈఓపిఆర్‌డి సిహెచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ బీసీ సెల్ కమిటిలో శివకుమార్‌కు స్థానం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : తెలుగుదేశం పార్టీలో బిసి సెల్ రాష్ట్ర కమిటిలో మండలంలోని ఐలవరం గ్రామానికి చెందిన డోలా శివకుమార్ స్థానం దక్కించు కున్నారు. రాష్ట్ర కమిటిలో సెక్రటరీగా నియమిస్తూ ఉత్తర్వులు అందినట్లు శివకుమార్ తెలిపారు. తనపై నమ్మకంతో బిసి కమిటిలో నియమించేందుకు కృషి చేసిన మాజీ మంత్రి నక్కా ఆనందబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో బలోపేతానికి శాయవక్తులా కృషి చేస్తానని శివకుమార్ అన్నారు. టిడిపి నాయకులు మాచర్ల నాగరాజు, దీపాల శివప్రసాద్, జొన్నాదుల వెంకటేశ్వరరావు, కూరపాటి రఘురామయ్య, ఈడె శ్రీనివాసరావు తదితరులు శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

యువగళం పాదయాత్ర దిగ్విజయం కావాలి

విశాలాంధ్ర-చీరాల : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా రాష్ట్రం అన్ని రంగాలలో వైఫల్యం చెంది నేడు రాష్ట్రంలో పరిశ్రమలు వెనక్కి వెళ్లి పోవటం, సాఫ్ట్వేర్ కంపెనీలు తిరోగమనం, యువతకు ఉద్యోగావకాశాలు, ఉపాధి అవకాశాలు కల్పించలేక పోవటం జరుగుతుందని పలువురు టీడీపీ నేతలు అన్నారు. టీడీపీ ఇంచార్జి మద్దులూరి మాల కొండయ్య ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం మహిళలకు భద్రత కల్పించలేక పోతుందని,అన్ని రంగాల్లో వైఫల్యం చెంది దోచుకో దాచుకో సిద్ధాంతముతో పరిపాలన సాగిస్తుందని అన్నారు. లోకేష్ యువగళం పాద యాత్ర 400రోజులు,4000 కిలోమీటర్లు దిగ్విజయం కావాలని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశీస్సులు లోకేష్‌కు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కొండ్రు రత్నబాబు, బీసీ సెల్ అధ్యక్షుడు కౌతరపు జనార్ధనరావు, యస్సీసెల్ కార్యదర్శి అనపర్తి రత్నబాబు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు లావేటి శ్రీనివాసతేజ, పులిపాటి శేఖర్, నరాల తిరుపతి రాయుడు, పలగర్ల మస్తానరావు, దుడ్డు శామ్యూల్, తేలపరలు నాగేశ్వరరావు, దర్శి నాగరాజు, గుంటి మల్లికార్జున షేక్ రబ్బాని పాల్గొన్నారు.

మాతా శిశు మరణాల నిరోధమే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మాతాశిశు మరణాల నిరోధమే లక్ష్యంగా గర్భవతులు, బాలింతలకు సలహాలు, సూచనలు అందించాలని ఎంపిపి డి. లలిత కుమారి, జడ్‌పిటిసి సభ్యురాలు టి.ఉదయ భాస్కరి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. హైరిస్క్ బాలింతలు, గర్భిణీలను గుర్తించి తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలియజేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో 0 నుంచి 5 సంవత్సరాలలోపు చిన్నారులు వయస్సుకు తగ్గ బరువు, పెరుగుదలను గమనించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ అందించి మెరుగైన వైద్యం కోసం సిఫార్సు చేయాలన్నారు. 6 నుంచి 10 సంవత్సరాల చిన్నారులకు రక్త పరీక్షలు నిర్వహించి ఐరన్ మాత్రలు అందించాలని వైద్య సేవలు తీసుకునేలా సమగ్రంగా గ్రామాల్లో పర్యటించి అవగాహన కల్పించాలని విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి, వైద్యురాలు డిఎల్ పద్మజ, సిహెచ్ఓ మాతయ్య, సూపర్‌వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

రెటీనా సెంటర్ ఏర్పాటుతో మెరుగైన సేవలు

విశాలాంధ్ర-చీరాల : రెటీనా సమస్యలకు దూర ప్రాంతాలకువెళ్లి చికిత్సలు చేయించుకునేవారని, చీరాలలోనే తక్కువ ఖర్చుతో రెటీనా చికిత్సలను అందించేందుకు అమ్మ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో అమ్మ మల్టీ స్పెషాలిటీ కంటి వైద్యశాలను ఏర్పాటు చేశామని కంటి వైద్యులు,వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వరికూటి అమృతపాణి అన్నారు. గురువారం సాయంత్రం అమ్మ కంటి ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. రెటీనా, గ్లూకోమా, కార్నియాకి సంబంధించిన పరీక్షలు,చికిత్సల నిమిత్తం గుంటూరు, విజయవాడ ప్రాంతాలకువెళ్లాల్సి వచ్చేదని, దూరాభారం కాకుండా ఉండేందుకు చీరాలలోనేపది రకాల అత్యాధునిక పరికరాలతో కంటి వైద్యానికి సంబంధించి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ను శనివారం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి,వైఎస్సార్సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సాంఘికసంక్షేమ శాఖా మంత్రి మేరుగు నాగార్జున, ఎంపీలు నందిగం సురేష్, మోపీదేవి వెంకటరమణ, జెడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ,ఎమ్మె ల్యేలు కరణం బలరామ కృష్ణమూర్తి, కోన రఘుపతి, ఎమ్మెల్సీ పోతుల సునీత, నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్, బాపట్ల,ప్రకాశం జిల్లాల కలెక్టర్లు విజయకృష్ణన్, దినేష్ కుమార్‌లు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరుకా వాలని హాస్పిటల్ ఎండీ వరికూటి భరత్ కోరారు.

హమాలీ వర్కర్ల కూలీ రేట్లు పెంచండి

విశాలాంధ్ర-చీరాల : 2021డిసెంబర్ 30వ తేదీకి ఏపీ సివిల్ సప్లైస్ హమాలీ ముఠా వర్కర్స్ కూలీల రేట్లకు సంబంధించిన జీవో కాలపరిమితి అయిపోయిందని నేటి వరకు ప్రభుత్వం కూలీలకు సంబంధించిన కొత్త జీవో ఇంతవరకు ఇవ్వలేదని తక్షణమే ప్రభుత్వం కూలీలకు కొత్త రేట్లతో కూడిన జీవో విడుదల చేయాలని ఏపీ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాసి పైడయ్య అన్నారు. శుక్రవారం హమాలీ వర్కర్స్ యూనియన్, ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ఎమ్మెల్సీ పాయింట్ వద్ద కూలీ రేట్లు పెంచాలని గంట పని బంద్ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాసి పైడయ్యా మాట్లాడుతూ ముఠా కార్మికుల కూలీల రేట్లకు సంబంధించిన జీవో కాలపరిమితి గత సంవత్సరానికి అయిపోయినప్పటికీ ప్రభుత్వం కొత్త కూలి రేట్లకు సంబంధించిన జీవో ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని ధరలు రెట్టింపు స్థాయిలో పెరిగిపోయాయని కూలీల రేట్లు మాత్రం పెరగలేదని అన్నారు. రెట్టింపు స్థాయిలో కూలిరెట్లు పెంచమని హమాలీ కూలీలు అడగట్లేదని చాలా న్యాయంగా పదహారు రూపాయలు మాత్రమే పెంచమని అడుగుతున్నామని అన్నారు. యాజమాన్యం తక్షణమే హమాలీ వర్కర్ల రెట్లు పెంచి జీవో విడుదల చేయాలని లేదంటే ఫిబ్రవరి రెండవ తేదీ నుంచి అన్ని ఎమ్మెల్సీ పాయింట్ల వద్ద పని బంద్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాసి పైడయ్య మేస్త్రి వెంకట రమణ, కృష్ణ, గాలి శీను, రమణ, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట ఓంకార క్షేత్రంలో పూజలు

విశాలాంధ్ర-చీరాల : చీరాల కొత్తపేట, ఓంకార క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతీ స్వామి దివ్యాశీస్సులతో ఆలయ రాజ గోపురం, కాలభైరవ, చండీశ్వర, దక్షిణామూర్తి, రాహు కేతువులు, బలిపీఠం ప్రతిష్ఠా సహిత మహాకుంభాభిషేక మహోత్సవంలో శుక్రవారం యంత్ర స్థాపన, విమాన శిఖర ప్రతిష్టలు, విగ్రహప్రతిష్టలు, మహా కుంభాబిషేకములు, మహాపూర్ణాహుతి, అలంకరణ,దేవతా దర్శనం, మహదాశీర్వచనములు, కంకణ విమోచనములు జరిగినవని ఆలయ దేవస్థాన అధ్యక్షులు తొగురు సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగుండూరు రామకృష్ణ శర్మ మాట్లాడుతూ పార్వతి పరమేశ్వర్లు, సీతారాముల శాంతి కళ్యాణ మహోత్సవము అత్యంత వైభవంగా జరిగిందని, భక్తులకు అన్నదానం తీర్థప్రసాదాలు అందించామని అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో అచ్యుతుని రాజేష్ దంపతులు గుంటూరు వెంకటరమణ,అల్లం శెట్టి తిరుమల శ్రీనివాసరావు,శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ దేవరాజు దంపతులు నర్ర శ్రీను, కొల్లం శెట్టి రవీంద్రబాబు,అర్చక స్వామి కార్తిక్ శర్మ,కారంచేటి నగేష్ కుమార్,ప్రతిష్టాచార్యులు మూలంరాజు రాజ్ కుమార్ శర్మ, పునురు శర్మ, కొత్తపేట గ్రామ పెద్దలు,భక్తులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పతకం సాధించిన విద్యార్థికి అభినందన

విశాలాంధ్ర-చీరాల : ఇటీవల రేపల్లెలో జరిగిన రాష్ట్రస్థాయి తేక్వాండో పోటీల్లో ఆంధ్ర రత్న మున్సిపల్ హై స్కూల్‌కు చెందిన ఏడవ తరగతి విద్యార్థి ఇనగంటి రాహుల్ బంగారు పతకం సాధించిన నేపథ్యంలో పాఠశాలలో శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు బి. సాల్మన్ రాజు మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువులో కూడా చక్కగా రాణించాలని సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.రమణా రావు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, గాంధీ పవని భానుచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సిద్ది గణపతిస్వామి దివ్య రథోత్సవం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండలంలోని వెల్లటూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ సిద్దిబుద్ధి సమేత పిద్దిగణపతిస్వామి వార్ల బ్రహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం స్వామి వార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం గణపతి హోమాన్ని వాస్త్రయుక్తంగా నిర్వహించారు. బ్రహోత్సవాలలో ముఖ్య ఘట్టమైన దివ్య రథోత్సవాన్ని వుక్రవారం రాత్రి అత్యంత వైభవో పేతంగా జరిపించారు. స్వామి వార్ల దివ్య రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వెల్లటూరు తిరునాళ్ళుగా ప్రసిద్ధిగాంచిన బ్రహోత్సవాల సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది. ఇరువైపులా దుకాణాలను ఏర్పాటు చేయడంతో ప్రజలు తరలివచ్చి కొనుగోలు చేశారు.